

పిట్లంలో చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కవిత, సర్పంచ్ విజయలక్ష్మి



పెద్దకొడప్‌గల్‌లో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి తదితరులు..



రామారెడ్డిలో ఎంపీడీవో సవిత, సర్పంచ్ సంజీవ్

# ఆడపడుచులకు పండుగ కానుక.. బతుకమ్మ చీర

## చీరలను పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు

పిట్లం/ ఎల్లారెడ్డి రూరల్/ రామారెడ్డి/ సదాశివనగర్/ పెద్ద కొడప్‌గల్, అక్టోబర్ 4: పిట్లంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలను ఎంపీపీ కవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరను కానుకగా అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ ఇబ్రహీం, ఎంపీడీవో వెంకటేశ్వర్, కో-ఆప్షన్ సభ్యుడు రహిమాన్, వార్డు సభ్యులు సత్యం, ప్రకాశ్, పోచయ్య, పంచాయతీ కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బొల్లు లావణ్య ఆడ పడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గరీబున్నీసా బేగం, జడ్పీటీసీ శ్రీలతా సంతోష్‌రెడ్డి, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సిద్ధారెడ్డి, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, ఎంపీటీసీ షమీమున్నీసా బేగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫతీయొద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నరహరి, లింగంపేట్ పట్టణ యూత్ అధ్యక్షుడు సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డితోపాటు పలు గ్రామాల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. రామారెడ్డిలోని రైతువేదిక భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో సవిత, సర్పంచ్ దండబోయిన సంజీవ్ కలిసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐకేపీ బాధ్యుడు ప్రసన్నకుమార్, ఎంపీటీసీ తుపాకుల రజిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సదాశివనగర్ రైతు వేదికలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలను జడ్పీటీసీ కమిలీ నర్సింహులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. అడ్లూర్ ఎల్లారెడ్డి సర్పంచ్ పైడి జానకీ జనార్దన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి కలిసి చీరలను పంపిణీని చేపట్టారు.



లింగంపేటలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ గరీబున్నీసా బేగం, జడ్పీటీసీ శ్రీలత

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గాదారి అశోక్ రెడ్డి, విండో చైర్మన్లు సదాశివారెడ్డి, కమలాకర్ రావు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు భూంరెడ్డి, జిల్లా డైరెక్టర్ గడీల భాస్కర్, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, డైరెక్టర్ సాదక్ అలీ, ఆకుల సిద్ధిరాములు, మండల కో- ఆప్షన్ సభ్యుడు అల్తాఫ్, వీడీసీ చైర్మన్లు ఎడ్ల నర్సింహులు, కుమ్మరి రాజన్న, ఉప సర్పంచులు వంకాయల రవి, చింతల లక్ష్మీనారాయణ పంచాయతీ కార్యదర్శులు రాజు, శ్రీనివాస్ గౌడ్, ఐకేపీ సీఏలు వరలక్ష్మి, శ్రీలత, సీసీ అబ్బ లింగం పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్‌లోని ఐకేపీ కార్యాలయంలో బతుకమ్మ చీరలను ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి పంపిణీ చేసి మాట్లాడుతూ.. ప్రతి మహిళా పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారని చెప్పారు. మండలంలో మొత్తం 6,232 చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దకొడప్‌గల్ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, ఉప సర్పంచ్ విఠల్, ఎంపీవో సూర్యకాంత్, ఐకేపీ ఏపీఎం రవీందర్, కో-ఆప్షన్ మెంబర్ జాఫర్ పాషా, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గుండేరావు తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్‌లో జడ్పీటీసీ నర్సింహులు తదితరులు..

***నేడు బతుకమ్మ చీరల పంపిణీ..***

గాంధారి, అక్టోబర్ 4: గాంధారిలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఉదయం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో సతీశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# తెలంగాణలోనే రాయితీపై చేప పిల్లల పంపిణీ



మాగి చెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న సర్పంచ్

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 4: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే చేపపిల్లల విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాయితీపై సరఫరా చేస్తున్న చేప పిల్లల విత్తనాలను మత్స్య సహకార సంఘాలకు బుధవారం పంపిణీ చేశారు. మత్స్యకారులు చేపలను విక్రయించడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

లింగంపేట తహసీల్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ గరీబున్నీసా బేగం ఆధ్వర్యంలో 13 సొసైటీల పరిధిలో 60 చెరువులకు గాను 16లక్షల 68వేల చేప పిల్లల విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి, సర్పంచ్ బొల్లు లావణ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిద్ధారెడ్డి, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నరహరి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సాయికుమార్, లింగంపేట్ మత్స్యసహకార సొసైటీ అధ్యక్షుడు బెస్త సాయిలు, లింగంపేట్ శబరి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాజారాం, బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫతీయొద్దీన్, మత్స్యశాఖ సిబ్బంది శ్వేత, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



లింగంపేటలో చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

***చేప పిల్లల విడుదల..***

నిజాంసాగర్, అక్టోబర్ 4: మండలంలోని మాగి గ్రామ ఊర చెరువుతో పాటు మరో మూడు చెరువుల్లో సర్పంచ్ అంజయ్య చేప పిల్లలను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధి కోసం వంద శాతం రాయితీపై చేప పిల్లలను సరఫరా చేసిందని, వాటిని చెరువుల్లో విడుదల చేశామని చెప్పారు. చేపలు పెద్దయ్యాక వాటిని దళారులకు కాకుండా మద్దతు ధర వచ్చేలా విక్రయించుకోవాలని కార్మికులకు సూచించారు. శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

# క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వ కృషి

పెద్ద కొడప్‌గల్, అక్టోబర్ 4: క్రీడారంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ పల్లెల్లో గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారనితెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, సర్పంచ్ తిర్మల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవో సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

***నేడు సదాశివనగర్‌లో..***

సదాశివనగర్, అక్టోబర్ 4: సదాశివనగర్‌లో గురువారం ఉదయం పదిన్నర గంటలకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయా గ్రామాలకు చెందిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.



పెద్దకొడప్‌గల్‌లో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి

# నిరుపేదలకు వరం 'గృహలక్ష్మి'

పిట్లం, అక్టోబర్ 4: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు వరంగా మారిందని మాజీ ఎంపీపీ రజినీకాంత్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం బండపల్లిలో 24 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. మద్దెల్‌చెర్వు గ్రామంలో ఎంపీటీసీ నారాయణ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఇండ్లు లేని నిరుపేదలు గృహలక్ష్మి ద్వారా ఇల్లు కట్టుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నదని అన్నారు. అర్హులందరికీ విడుతల వారీగా గృహలక్ష్మి మంజూరవుతుందని తెలిపారు. మద్దెల్‌చెర్వు ఉపసర్పంచ్ రమేశ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గుంటి రాములు, పుట్టి రాములు, ఉప సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న మాజీ ఎంపీపీ రజినీకాంత్‌రెడ్డి

# జీపీ భవన నిర్మాణం ప్రారంభం



జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న పాలకవర్గ సభ్యులు

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 4: లింగంపేట మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి పంచాయతీ పాలకవర్గ సభ్యులు బుధవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.20లక్షలతో జీపీ భవనాన్ని నిర్మిస్తునట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గ్రామాలకు మహర్దశ పట్టిందని, మారుమూల గ్రామాలను సైతం గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకుడు కిషన్, ఉపసర్పంచ్ యాదాగౌడ్, పంచాయతీ కార్యదర్శి నగేశ్, పాలకవర్గ సభ్యులు కిషన్, నాగయ్య, పరశురాం, సొసైటీ డైరెక్టర్ సాయిలు, మహేశ్, నాగరాజు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.